
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 236 | సోమవారం 16 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# యోగా అదిరేలా ఏర్పాట్లు




## ఐదు లక్షల మంది హాజరవుతారని అంచనా

## 21న ప్రధాని మోదీ రాకతో ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం

## ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు





**(అంకుశం, విశాఖపట్నం, జూన్ 16):**

విశాఖపట్నంలో ఈ నెల 21న యోగా కార్యక్రమం అదిరిపోయేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం విశాఖపట్నం వెళ్లి స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా ఐదు లక్షల మంది యోగాడేకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్కే బీచ్ సహా వివిధ ప్రాంతాల్లో చేసిన ఏర్పాట్లను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. యోగా డే కోసం చేసిన ఏర్పాట్లను సీఎంకు యోగాంధ్ర 2025 నోడల్ అధికారి - మిగతా2లో

# మాపై నమ్మకంతో ఎన్డీయేను ప్రజలు మూడుసార్లు గెలిపించారు



- "2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి
- ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు
- గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు.
- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి రాజమహేంద్రవరం**

ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురా లు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల - మిగతా3లో



# విశాఖ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

**అంకుశం న్యూస్ విశాఖపట్నం జూన్ 16**

విశాఖపట్నం పర్యటనకు విద్యార్థి శాఖ మంత్రి నారా లోకేష్ చేరుకున్నారు విశాఖలో వివిధ కార్యక్రమాల్లో మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు విశాఖకు చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం పలికిన ఎంపీ సీఎం రమేష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, పార్టీ శ్రేణులు విమానాశ్రయానికి వచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణులతో కలిసి ఫోటోలు దిగిన మంత్రి లోకేష్ - మిగతా2లో

# పోలీసులతో మమల్ని అణచలేరు

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు.
- ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడాన్ని కోర్టు తప్పు పట్టింది
- కేవలం చంద్రబాబుకు అనుకూలంగా వార్తలు రావటం లేదు అని కొమ్మినేని శ్రీనివాసరావు పై లక్ష్యకట్టి అరెస్ట్ చేశారు
- రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత కేవలం మైక్ ముందే హోం మంత్రి



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి గుంటూరు**

వైఎస్సార్‌సీపీ శ్రేణులను పోలీసులతో అణచలేర ని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు మాజీ మం త్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు జైలు నుంచి విడుదలైన తర్వాత అంబటి రాంబాబు మాట్లాడారు. 'సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు గారు బెయిల్ పై విడుదల కావడం - మిగతా3లో



# సీనియర్ వన్డే విజేత నెల్లూరు

## ఉత్కంఠ పోరులో విజయం సాధించిన నెల్లూరు

## అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్న మచ్చా దత్త రెడ్డి, మహేందర్ రెడ్డి, రేవంత్ రెడ్డి, ధనుష్, జయవర్ధన్






**అంకుశం స్పోర్ట్స్ అనంతపురం జూన్ 16:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అనంతపురం జిల్లా క్రికెట్అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురంలో వారం రోజుల పాటు జరిగిన సీనియర్స్ సౌత్ జోన్ టోర్నమెంట్ నెల్లూరు జట్టు విజేతగాను అనంతపురం జట్టు రన్నర్స్ గాను గెలుపొందాయి అనంతపురం జిల్లా జట్టు ఆటగాళ్లు రంజి క్రీడాకారుడు మచ్చ - మిగతా2లో



# అర్జీల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి





- : బదిలీ అయిన అధికారులు వెంటనే వారివారి స్థానాలకు వెళ్లి విధుల్లో చేరాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : యాడికి మండల కేంద్రంలోని టిటిడి కల్యాణ మండపంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి..

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 16 :** యాడికి మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీలను స్వీకరించారు.

- జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, రామ్మోహన్, గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎస్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 461 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీ అయిన జిల్లా అధికారులు, ఇతర అధికారులు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. సచివాలయ సిబ్బంది బదిలీల గైడ్లైన్స్ కూడా రావడం జరిగిందన్నారు. ఒక జిల్లా అధికారి సొంత జిల్లాలో ఉండకూడదని, వీఆర్వో, జూనియర్ అసిస్టెంట్, గ్రామస్థాయి అధికారి తన సొంత గ్రామంలో ఉండరాదని, సచివాలయ సిబ్బందికి తన సొంత మండలంలో ఉండరాదని ఆదేశాలు వచ్చాయన్నారు. సీనియర్ అసిస్టెంట్లు తమ సొంత మండలాల్లో ఉండరాదని, ఫస్ట్ లెవెల్ గెజిటెడ్ ఆఫీసర్, డిప్యూటీ తహసీల్దార్, గ్రీనింక్ వాడే అధికారులు, గెజిటెడ్ అధికారుల సంతకాలు, సర్టిఫికెట్లు ఇచ్చేవారు తమ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండరాదని, సెకండ్ లెవెల్ గెజిటెడ్ అధికారులు వారి సొంత రెవెన్యూ డివిజన్లలో ఉండరాదన్నారు. జిల్లా అధికారి వారి సొంత జిల్లాలో ఉండకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, దాని ప్రకారం చేయడం జరిగిందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని సరిచేసి పరిష్కరిస్తామన్నారు. బదిలీ అయిన వారు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంతో చిత్తశుద్ధి చూపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఖచ్చితంగా జిల్లాలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఇతర అధికారులు ఎలా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కారం చేస్తున్నారు అనేది చూస్తున్నారని, ఇప్పటివరకు అధికారులకు అన్ని విధాల శిక్షణ, నిబంధనలు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు నమూనా ధ్రువీకరణలు (శాంపుల్ వెరిఫికేషన్స్) ఉంటాయన్నారు. యాదృచ్ఛికంగా ఒక మండలాన్ని తీసుకుంటామని, అక్కడ తనిఖీలు చేస్తామన్నారు. గత రెండు మూడు వారాల్లో రెవెన్యూ శాఖలో ధ్రువీకరణలు చేశామని, ఇప్పుడు జిల్లా అధికారుల పరిధిలో పరిశీలనలు ఉంటాయన్నారు. వివిధ శాఖల పరిధిలో తాము తనిఖీలు చేయాలనుకుంటున్నామని, పెన్షన్లకు సంబంధించి సచివాలయ సిబ్బంది ఆలోచించి, విశ్లేషించి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. జిల్లా అధికారులు ఈ విషయమై అవగాహనతో ఉండాలని, యాదృచ్ఛికంగా ఒక రోజు ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఫోన్ చేసి మాట్లాడడం జరుగుతుందని, పిజిఆర్ఎస్ పోర్టల్ లో మీరు ఇచ్చిన ఎండార్స్మెంట్ ని స్టడీ చేసి మీకు ఫోన్ చేసే ముందు అర్జీదారుడితో మాట్లాడతామని, అధికారులు అర్జీలను శ్రద్ధతో, నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎలా పరిష్కరించాలనే విషయమై క్షేత్రస్థాయి అధికారులకు సరైన అవగాహన ఉండాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

- ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలిం భాష, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డివిఈవో వెంకటరమణనాయక్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డిఏ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండి
- జిల్లా ఎస్పీ 97 పిటీషన్లు

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 16:** అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ప్రజల నుంచి ప్రజాపిర్యాదుల కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చూపాలని చట్టం పరిధిలో అంశాలను తక్షణమే పరిష్కరించాలని అలసత్వం వద్దు అని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో లి""ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ూ% ) " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండీ 97 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని... వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు



సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడిగా గౌతం నాయక్ ఎన్నిక



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 16:** అనంతపురం పట్టణ గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గౌతమ్ నాయక్ ను ఎన్నుకున్నట్లు శివశంకర్ నాయక్ గారు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు ఈ సందర్భంగా నూతన అనంతపురం పట్టణ అధ్యక్షుడిగా ఎంపికైన గౌతమ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల కోసం గిరిజన విద్యార్థుల కోసం నిరంతరం కష్టపడతానని ప్రతి ఒక్క గిరిజన విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడే విధంగా కృషి చేస్తానని, గిరిజన సంక్షేమ హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అలాగే గిరిజన గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు తనవంతు పోరాటం సాగిస్తానని ముఖ్యంగా నాకు ఈ అవకాశం కల్పించినందుకు GVSS రాష్ట్ర కమిటీకి మరియు కమిటీ సభ్యులందరికీ నా కృతజ్ఞతలు అని ఆయన తెలిపారు

# ఆరోగ్యం కోసం యోగాను అలవరచుకోవాలి

జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్

: జిల్లా జైల్ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ





**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 16 :** అనంతపురం జిల్లా జైల్ ప్రాంగణం, రెడ్డిపల్లిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లా జైల్ లో ఉన్నవారు అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ మరియు యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, జైల్ అధికారులు వసంతకుమార్, నాగరాజ్, హరీష్, చంద్రమోహన్, రవికుమార్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము యోగా గురువు రాజశేఖర్ రెడ్డి, ఈస్నా ఫౌండేషన్ ఆదిత్య, వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతు జైల్ అధికారులు, సిబ్బంది, ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని , ప్రజలందరూ యోగా చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందన్నారు. మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శనం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వి.ఐఏఎస్ కి, జైల్ లో జరగడానికి సహకరించిన సూపరింటెండెంట్ కు ధన్యవాదాలు తెలిపారు.

## పెద్దిరెడ్డిపల్లి లో కొలువుతీరిన అంకాలమ్మ తల్లిని దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జూన్ 16 అంకుశం న్యూస్:** నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వెలసి ఉన్న అంకాలమ్మ తల్లిని సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు దర్శనానంతరం దేవస్థాన గౌరవ సభ్యులు అడుసుమల్లి వెంకటనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పట్టు వస్త్రంతో దారపనేని, బైరెడ్డిలకు సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అడుసుమిల్లి లక్ష్మీదేవి,అడుసుమిల్లి రమేష్, అడుసు మల్లి రవి, రజిని దంపతులు, తిరి వీధి కేశవరావు, దారపనేని చిన్న చెన్నయ్య, దారపనేని రాజేంద్రప్రసాద్, పాలపర్తి వెంకటేశ్వర్లు, రావెళ్ళ నాగార్జున దంపతులు తదితర భక్త బృందం అమ్మవారిని దర్శించుకున్నారు.

## టిటిడి ప్రతిష్ట మరింత పెంచేలా ఢిల్లీ ఎస్వీ కళాశాల - బీఆర్ నాయుడు, టిటిడి చైర్మెన్

శ్రీ వేంకటేశ్వర కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మెన్ గా బీఆర్ నాయుడు ఎంపిక



**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 16:** టిటిడి ప్రతిష్టను మరింత పెంచేలా ఢిల్లీ శ్రీ వేంకటేశ్వర కళాశాలను రూపొందించాలని అధికారులను టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు కోరారు. తిరుపతి శ్రీ పద్మావతీ అతిథి గృహంలో టిటిడి ఈవో జె. శ్యామలరావు, గవర్నంగ్ బాడీ సభ్యులతో సోమవారం 155వ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్వీ కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మెన్ గా బీఆర్ నాయుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గవర్నింగ్ బాడీ చైర్మెన్ గా ఎంపికైన టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడును గవర్నింగ్ బాడీ సభ్యులు అభినందించారు. ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా టిటిడి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర కళాశాలలో అవసరమైన మౌళిక సదుపాయాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు సూచించారు. ఎస్వీ కళాశాలలో తెలుగు విద్యార్థులకు అడ్మిషన్ల కోటాలో ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరాది వైపున ఉన్నటిటిడి ఆలయాలలో, ఢిల్లీలోని ఎస్వీ కళాశాలకు ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ఈఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని టిటిడి ఈవో జె. శ్యామలరావుకు టిటిడి చైర్మెన్ సూచించారు. ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు ఉపాధికి అవకాశం ఉన్న వృత్తిపరమైన కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. కళాశాలలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు నిర్వహణ, ఇంజనీరింగ్ మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాలం చెల్లిన భవనాల స్థానంలో భవనాల పునర్మానం, ఆడిటోరియం మరమ్మతులు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో కళాశాల ప్రవేశంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను ప్రిన్సిపాల్ డా. వఝల రవి టిటిడి చైర్మెన్, ఈవోల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్న గవర్నింగ్ బాడీ సమావేశం నాటికి కళాశాల అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను చైర్మెన్ కోరారు. ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు డా. పనబాక లక్ష్మీ, ఎస్. నరేష్ కుమార్, ఎండోమెంట్ కమీషనర్ కె. రామచంద్ర మోహన్, ఎఫ్.ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ శ్రీ టివి సత్యనారాయణ, టిటిడి డీఈవో వెంకట సునీల్, పలువురు గవర్నింగ్ బాడీ ప్రతినిధులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి ప్రణాళిక.

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి- జూన్,16:** భారత ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ గిరిజనుల అభివృద్ధి కోసం దర్టీ అభ జన జాతీయ గ్రామ్ ఉత్కష్ అభియాన్ పథకం ద్వారా పలు చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ధర్తీ అభ కు సంబంధించిన పోస్టర్ను విడుదల చేస్తూ జిల్లాలోని మూడు మండలాల కు సంబంధించిన మూడు గ్రామాల లో మౌలిక సదుపాయాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదించి వాటిని కల్పించే ప్రక్రియను చేపడుతోందన్నారు.17 శాఖల సమన్వయంతో 25 స్కీముల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. జూన్ 15వ తేదీ నుండి జూన్ 30 వరకు ఎంపీడీవోలు సంబంధిత శాఖల సమన్వయంతో అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో జరిగిన ప్రజలు పాల్గొని ఆధార్, బ్యాంకు ఖాతా, హెల్త్ కార్డు, గ్యాస్ కనెక్షన్, జాబ్ కార్డు, విద్యుత్ కనెక్షన్, కుళాయి కనెక్షన్, అటవీ భూ సమస్యలు, ఇంటి నిర్మాణము వంటి సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమం ద్వారా గిరిజన సముదాయాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధికి విఘ్నాలు రాకుండా రక్షించాలి





- కేశినేని వెంకట్
- లేబర్ కాలనీ మైదానంలో డూండీ గణేష్ విగ్రహ శంఖుస్థాపన మహోత్సవ కార్యక్రమం
- ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్

**అంకుశం ప్రతినిధి విజయవాడ ,జూన్ 16 :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు రాకుండా ఆ విఘ్నాధిపతి కాపాడాలని , రాష్ట్ర ప్రజలందరిపై ఆ మహా గణపతి ఆశీస్సులు వుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్ కోరుకున్నారు. డూండి గణేష సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు సోమవారం జరిగిన శంఖుస్థాపన మహోత్సవానికి కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వీరికి డూండీ గణేష సేవాసమితి వ్యవస్థాపన అధ్యక్షుడు డూండీ రాకేష్ తో పాటు కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్ పూజ కార్యక్రమాలు నిర్వహించిన కొబ్బరికాయులు కొట్టి శంకుస్థాపన చేయటంతోపాటు షెడ్డు నిర్మాణానికి కర్ర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహం రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయటం ప్రజలందరి అదృష్టమన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం లో సినీ నటుడు సుమన్ తో కలిసి పాల్గొనటం చాలా సంతోషంగా వుందన్నారు. వినాయకచవితి కి అందరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు. అనంతరం సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ ఖైరతాబాద్ వినాయక విగ్రహాన్ని మించిన ఎత్తులో మట్టి తో వినాయక విగ్రహం తయారు చేయటం చాలా గొప్ప విషయమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తున్నందుకు డూండి గణేష సేవాసమితికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డూండి గణేష సేవాసమితి కమిటీ సభ్యులు గడ్డం రవి, పేర్ల రవి, ముక్తేశ్వరరావు, డి.సుబ్బారావు, చైతన్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, డివిజన్ అధ్యక్షులు శివశర్మ, పేరం సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు రేగళ్ల లక్ష్మణారావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక దృఢత్వం





- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- సీఎం చంద్రబాబును రోల్ మోడల్ గా తీసుకోండి
- కియా పరిశ్రమ ఆవరణలో యోగాసనాల నిర్వహణ

**అంకుశం ప్రతినిధి పెనుకొండ, జూన్ 16:** యోగాతో శారీరక, మానసిక దృఢత్వం సాధిస్తామని, తద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుతామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజూ గంట పాటు యోగా చేస్తూ ఆరోగ్యరమైన జీవనం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగాంధ్ర- 2025 మాసోత్సవాల్లో భాగంగా పెనుకొండలోని కియా పరిశ్రమ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన యోగాసనాల కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రాచీన భారతదేశం అందించిన అమూల్యమైన బహుమతి యోగా అని అన్నారు. యోగాసనాలతో శారీరక, మానసిక దృఢత్వం సాధిస్తామన్నారు. మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుతామన్నారు. యోగా అవశ్యకతను కియా పరిశ్రమ యాజమాన్యం తెలియజేస్తూ... యోగాసనాల కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.

**అందరికీ సీఎం చంద్రబాబు రోల్ మోడల్**

ఎన్ని పనులున్నా 75 ఏళ్ల వయస్సులోనూ సీఎం చంద్రబాబునాయుడు ప్రతి రోజూ యోగా చేస్తారని మంత్రి సవిత వెల్లడించారు. యోగాతో ఆ వయస్సులోనూ యువకుడి మాదిరిగా రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేయగలుగుతున్నారన్నారు. ఆరోగ్యవంతంగా, ఏకాగ్రతతో, విజనరీతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. సీఎం చంద్ర బాబు నాయుడును అందరూ రోల్ మోడల్ తీసుకుని, యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**విశాఖలో 5 లక్షల మందితో యోగా**

ఈనెల 21 న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో నిర్వహించడానికి సీఎం చంద్రబాబు అన్ని చర్యలూ తీసుకున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగా నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారన్నారు. విశాఖలోని ఆర్.కే బీచ్ వద్ద అయిదు లక్షల మందితో యోగా నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొనబోతున్నారని తెలిపారు. యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో భాగంగా మే 21 నుంచి యోగా మాసం నిర్వహిస్తున్నామని, అన్ని నియోజక వర్గాలు, మండల కేంద్రాల్లో యోగాభ్యాసం చేయిస్తున్నారని తెలిపారు. ఈ నెల 21న విశాఖలో జరిగే ప్రపంచ యోగా డే కు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అనంతరం కియా పరిశ్రమ ఆవరణలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కియా కంపెనీ సీఈవో కప్ డోంగ్లి, లీగల్ అడ్వైజర్ యాంగ్లీమా, కంపెనీ ప్రతినిధులు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

: 33 మందికి రూ.45.50 లక్షల వరకు సాయం

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 16 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో 33 మందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ పంపిణీ చేశారుతల్లికి వందనం పథకం అమలుతో ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మొత్తం 33 మంది లబ్ధిదారులకు 45 లక్షల 50 వేల రూపాయలు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఏడాది వ్యవధిలో 130 మందికి కోటి 70 లక్షల రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందించామని తెలిపారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు చొప్పున సాయమందు తోందన్నారు. ఏ ఇంట చూసినా ఆనందం కనిపిస్తోందని అన్నారు. ఇంత డబ్బు వస్తుందని ఊహించలేదని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ కి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు వంటి హామీలు నెరవేర్చమన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో నడిమి వంక ప్రొటెక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, అర్బన్ నియోజకవర్గంలో త్వరలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభిస్తామని చెప్పారు. రెండు రోజుల క్రితం ఐదు వేల మంది నిరుద్యోగులతో జాబ్ మేళా నిర్వహించి 1450 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని అర్బన్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఏపీని ప్రపంచంలోనే నెంబర్-1 గా నిలబెడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డేర్ల సామాజిక వర్గానికి కమ్యూనిటీ భవనం మంజూరు

- ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం.
- జీన్స్ ప్యాక్టరీ ఏర్పాటుకు కంపెనీ ముందుకు వచ్చింది
- ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూన్16:** శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలోవడ్డెర సామాజిక వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం లో ఓడి చెరువు మండలంలో వడ్డెర సామాజిక వర్గానికి 80 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు హిందూపురం ఎంపీ పార్థసారథి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. కోడి చెరువు మండలంలోని సున్నంపల్లి పంచాయతీలోని సర్వేనెంబర్ 785/1 లో ఉన్న మొత్తం 2.55 ఎకరాల భూమిలో గల ఒక ఎకరా విస్తీర్ణంలో వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని నిర్మించడానికి సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎంపీ పార్థసారథి స్థల పరిశీలన చేశారు. ఇవే కాకుండా మండలంలోని ఎం కొత్తపల్లి ,ఓడి చెరువు పొలాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను వారు పరిశీలించారు.

**ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం**

ఓడి చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములపై స్థానిక రెవిన్యూ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాత్రికేయుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ,మండలంలోని ఎంకొత్తపల్లి ఓడి చెరువు ,వెంకటాపురం, సున్నం పల్లి , అల్లాపల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని వివరాలు వెల్లడించారు. ఈ ప్రభుత్వ భూముల్లో ప్రభుత్వ భవనాలు ఆర్ అండ్ బి బంగ్లా లేదా ఫైర్ ఆఫీస్, ఇతర ప్రభుత్వ భవనాలు నిర్మాణం కోసం ఉపయోగిస్తామన్నారు అంతేకాకుండా ప్రజా ఉపయోగకరమైన వాటికి సంబంధించిన వాటికి ఈ భూములు ఉపయోగిస్తామని తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఓడి చెరువు పంచాయతీలోని ఆతోటపల్లి వద్ద గత ప్రభుత్వంలో 14 ఎకరాల్లో మంజూరైన జగనన్న కాలనీలో కేవలం 35 మంది మాత్రమే ప్రభుత్వ ఇల్లు నిర్మించుకున్నారని మిగిలినవన్నీ ఖాళీగా ఉన్నాయని వాటిని రద్దుచేసి కొత్తగా మూడు సెంట్లతో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఓడి చెరువు పంచాయతీలోని వేమారెడ్డి పల్లి వద్ద సర్వే నెంబర్ 360 లో 3.06 ఎకరాల్లో 1ఎకరాలో పరిశ్రమ ఏర్పాటుకు మరో 60 సెంట్లు సోలార్ ఏర్పాటుకు భూమిని కేటాయించినట్లు మండల తహసిల్దార్ ఆనందాచారి మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు . మండలంలో మిగిలి ఉన్న ప్రభుత్వ భూముల్లో జీన్స్ పరిశ్రమ ఏర్పాటుకు కొన్ని కంపెనీలు ముందుకు వస్తున్నాయని వాటికోసం అవసరమయ్యే భూమిని ఈ ప్రాంతంలో కేటాయిస్తామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఇంకా అర్హులైన పేదలకు పాత్రికేయులకు ఆకుతోటపల్లి వద్ద మిగిలి ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ కాలనీలో ఇంటి స్థలాలతోపాటు ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వం ద్వారా నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాజీ మంత్రితో పాటు ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి కూటమి పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ కంచి సురేష్, ఓబుల్ రెడ్డి కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డులకు అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రూ. 4,33,200/- విలువ చేసే చెక్కు అందజేత




**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 16 :**అనంతపురం జిల్లాలో పని చేసే హెూంగార్డులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన మహిళా హెూంగార్డు కృష్ణవేణికు ఆర్థిక సాయంఒకరోజు గౌరవ వేతనం మొత్తాన్ని అందజేసిన జిల్లా హెూంగార్డులను అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ పదవీ విరమణ పొందిన మహిళా హెూంగార్డు కృష్ణవేణికి తన చేతుల మీదుగా ఈరోజు రూ. 4,33,200/- విలువ చేసే చెక్కును జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో అందజేశారు. ఈమె...హెూంగార్డుగా ఇటీవలే పదవీ విరమణ పొందారు. ఈనేపథ్యంలో జిల్లాలోని హెూంగార్డుల గౌరవ వేతనం నుండి ఈ మొత్తాన్ని సేకరించి చెక్కు రూపంలో అందించారు. ఒకరోజు గౌరవ వేతనం ద్వారా ఈమొత్తాన్ని కృష్ణవేణికి అందించేందుకు సహకరించిన జిల్లా హెూంగార్డులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు పవన్ కుమార్, రాముడు, ఆర్ ఎస్ ఐ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.